# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్
# (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ)



## నిరుద్యోగ యువతకై ద్రోణాచార్య నైపుణ్యాభివృద్ధిపథకం

**Dronacharya Skill Development Scheme for Unemployed Youth (DA-SDSUY)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ (ABC) 2016-17 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ లో "నిరుద్యోగ యువతకై ద్రోణాచార్య నైపుణ్యాభివృద్ధిపథకం" (DA-SDSUY) ను ప్రవేశ పెడుతున్నది. ఈ పథకం క్రింద పూర్తి కాలపు శిక్షణ తీసుకునే ఎంపిక చేసిన అభ్యర్ధులకు నిర్ణీత ప్రక్రియ ననుసరించి నైపుణ్యాభివృద్ధి ఫీజులను ఈ సంస్థ భరిస్తుంది.

**ఆశయం**

నిరుద్యోగ బ్రాహ్మణ యువత లాభదాయకమైన ఉపాధి పొందగలిగేలా వారిలో నైపుణ్యాలను పెంపొందించడం.

**పరిధి**

ఆంధ్రప్రదేశ్ లోని మొత్తం 13 జిల్లాలలో వున్న నిరుద్యోగులైన బ్రాహ్మణ యువజనులందరికి ఈ పథకం వర్తిస్తుంది. నైపుణ్యాభివృద్ధి కోసం ఎంపిక చేసిన రంగాల స్థూల జాబితా దిగువ ఇవ్వబడింది:

| Sl. No. | నైపుణ్యాభివృద్ధి రంగం |
|---|---|
| 1.0 | ఎస్. ఎస్. సి. పాస్ లేక ఫెయిల్ అయిన వారికి |
| 1.1 | బేకరీ మరియు హోం ఫుడ్స్ |
| 1.2 | ఈవెంట్ మేనేజిమెంట్ |
| 1.3 | ఫాబ్రికేషన్, డైస్ మరియు మౌల్డులు |
| 1.4 | హాస్పిటాలిటీ |
| 1.5 | హౌస్ కీపింగ్ |
| 1.6 | టైలరింగ్, ఎంబ్రాయిడరీ మరియు నీడిల్ వర్క్స్ |

| Sl. No. | నైపుణ్యాభివృద్ధి రంగం |
|---|---|
| 2.0 | ఇంటర్ / ఐ.టి.ఐ. పాస్ అయినవారికి |
| 2.1 | కంప్యూటర్ నైపుణ్యాలు (ఎం.ఎస్. ఆఫీస్, టైపింగ్) |
| 2.2 | డి.టి.పి. మరియు ఫొటోగ్రఫీ |
| 2.3 | విద్యుత్ ఉపకరణాల మరమ్మతు |
| 2.4 | ఎలక్ట్రానిక్స్ మరియు మొబైల్ ఫోనుల మరమ్మతు |
| 2.5 | సౌర ఫలకాల ఏర్పాటు చేయటం మరియు నిర్వహణ |
| 3.0 | డిగ్రీ పాస్ అయిన వారికి |
| 3.1 | ఎకౌంటింగ్ ప్యాకేజి (టాలీ) |
| 3.2 | బ్యాంకింగ్ (సేల్స్ / ఫ్రంట్ డెస్క్ / టెల్లర్ / పర్సనల్ బ్యాంకింగ్) |
| 3.3 | జీవన నైపుణ్యాలు (ప్రజా నైపుణ్యాలు, విశ్లేషణా నైపుణ్యాలు, సెల్ఫ్ మేనేజిమెంట్ నైపుణ్యాలు, పరస్పర సంబంధాల నైపుణ్యాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, అభిరుచి (aptitude) పరీక్షలతో సహా ఇంటర్వ్యూలు ఎదుర్కునే నైపుణ్యాలు |
| 4.0 | ఇంజనీరింగ్ / ఎం. సి. ఏ. పాస్ అయిన వారికి |
| 4.1 | ఐ.టి. నైపుణ్యాలు – ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్, (ఆటో క్యాడ్, ఇంజనీరింగ్ సాఫ్ట్ వేర్) |
| 4.2 | ఐ.టి. నైపుణ్యాలు – సాఫ్ట్ వేర్ (జావా, డాట్ నెట్, వెబ్ డిజైనింగ్, ఆండ్రాయిడ్ యాప్స్) |
| 4.3 | ఐ.టి. నైపుణ్యాలు – టెస్టింగ్ / ఇన్ ఫ్రా (నెట్ వర్కింగ్ & టెస్టింగ్ టూల్స్) |

- నైపుణ్య రంగం, శిక్షణ తీవ్రతను బట్టి పూర్తి సమయపు శిక్షణా కాల వ్యవధి కనీసం 15 రోజుల నుంచి గరిష్టంగా 60 రోజుల వరకు వేర్వేరుగా వుండవచ్చు. శిక్షణా సంస్థలు ఆంధ్రప్రదేశ్ లో గాని లేదా సరిహద్దు రాష్ట్రాలు (తెలంగాణా, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా) ల లోని ఏ ప్రధాన నగరాలలోనైనా గాని వుండటం అభిలషణీయం.

**అర్హత**

- విద్యార్థి, అతని / ఆమె తల్లిదండ్రులు ఇద్దరూ బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారై, తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.
- తల్లిదండ్రుల / సంరక్షకుని వార్షిక ఆదాయం రూ.6,00,000/- (ఆరు లక్షల రూపాయలు మాత్రమే) మించరాదు.

- సదరు పరీక్షకు అర్హత కలిగి వుండాలి.
- 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఇదే ప్రయోజనం కోసం మరియే ఇతర ప్రభుత్వ పధకం క్రింద గాని అతడు / ఆమె ఎలాంటి సొమ్ము తీసుకుని వుండరాదు.

**దరఖాస్తు ప్రక్రియ**

- అర్హులైన అభ్యర్థులు నిర్ణీత నమూనాలో తమ దరఖాస్తులను ఆన్ లైన్ లో మాత్రమే పూరించి సమర్పించాలి. (www.andhrabrahmin.ap.gov.in) (ఏదైనా ఇబ్బంది వుంటే టోల్ ఫ్రీ నం. 1800 102 3579 లో సంప్రదించవచ్చు)
- మరి యే ఇతర పద్ధతిలోగాని (ఫిజికల్ కాపీ, ఇ-మెయిల్ వగైరా) పంపించిన దరఖాస్తులు ఎంతమాత్రం పరిశీలించబడవు.
- దరఖాస్తుదారులు ఈక్రింది డాక్యుమెంట్ల స్వీయ ధృవీకృత (self-attested) స్కాన్ చేసిన ప్రతులను (ఒక్కొక్కటి గరిష్ఠంగా 250 kb సైజులో pdf ఫార్మాట్ లో) అప్ లోడ్ చేయాలి :
    - విద్యార్థి మరియు తల్లిదండ్రుల / సంరక్షకుని ఆధార్ కార్డులు
    - అర్హత గల ప్రభుత్వ అధికారి (ఎం.ఆర్.ఓ / రెవెన్యూ ఇన్ స్పెక్టరు) జారీ చేసిన కుల, ఆదాయ మరియు నివాస ధృవీకరణ పత్రం
    - ఎస్. ఎస్. సి. సర్టిఫికేట్ కాపీ
    - అత్యున్నత విద్యార్హత (ఇంటర్మీడియట్ / డిగ్రీ / పోస్ట్ గ్రాడ్యుయేషన్) సర్టిఫికేట్
    - నిరుద్యోగపు స్వీయ ధృవీకరణ (self declaration)
    - నమోదైన జాబితాలోని శిక్షణా సంస్థ నుంచి తాత్కాలిక ప్రవేశ (Provisional admission) లేఖ (ఐచ్ఛికం) లేదా దరఖాస్తుదారుడు చేరాలనుకుంటున్న సంస్థ యొక్క పేరు, చిరునామా, కాంటాక్ట్ వివరాలు.
    - పాస్ పోర్టు సైజు ఫోటోగ్రాఫ్ ( 50 kb లోపు jpeg ఫార్మాట్ లో)
    - ఆంధ్రాబ్యాంకు లోని పొదుపు ఖాతా పాస్ పుస్తకం కాపీ (దరఖాస్తుదారుని పేరు మీదనే ఖాతా వుండటం తప్పనిసరి)
- జాబితాలో నమోదైన సంస్థ పేరు ఇచ్చినట్లయితే, మంజూరుకు ముందుగా ప్రవేశ లేఖ (admission letter) సమర్పించవలసి వుంటుంది.
- అప్ లోడ్ చేసిన డాక్యుమెంట్లు సక్రమంగా లేకున్నా, స్పష్టత, దృగ్గోచరత (visibility) లోపించినా అలాంటి దరఖాస్తుపై తదుపరి పరిశీలనాది ప్రక్రియ వుండదు.
- రిజిస్ట్రేషన్ చేసుకున్న మీదట దరఖాస్తుదారులు తాము పూరించిన దరఖాస్తుతో పాటు అప్ లోడ్ చేసిన డాక్యుమెంట్లలో స్పష్టత, దృగ్గోచరత ఎలా వున్నదీ సరిచూసుకుని అవసరమైతే తక్షణమే మళ్ళీ అప్ లోడ్ చేయాలి.

**ఎంపిక విధానం**

- దరఖాస్తులు కేంద్రస్థాయిలో పరిశీలించబడతాయి.
- ABC సంస్థ జాగ్రత్తగా మదింపు చేసిన మీదట కొన్ని శిక్షణా సంస్థలను జాబితాలో నమోదు చేసివుంది. అయినప్పటికీ దరఖాస్తుదారుడు ఎంచుకున్న సంస్థల (జాబితాలో లేనివి)ను రాష్ట్రస్థాయి కమిటీ జాబితాలో చేర్చడానికై మదింపు చేస్తుంది.
- చేరిన సంస్థ జాబితాలో నమోదయి వుంటేనే కార్పొరేషన్ నుంచి ఆర్థిక సహాయం లభిస్తుంది. జాబితాలో నమోదు చేయని ఏదైనా శిక్షణా సంస్థలో చేరితే జరిగే నష్టానికి దరఖాస్తుదారుడే బాధ్యుడు అవుతాడు.
- దరఖాస్తుల తుది ఎంపికను రాష్ట్రస్థాయి ఎంపిక కమిటీ క్రింద తెల్పిన వర్గీకరణ ప్రాధాన్యతా క్రమాన్ని అనుసరించి చేస్తుంది:
    - అనాధ
    - ఒంటరి తల్లి
    - శారీరక వైకల్యం
    - బాలికా విద్యార్థిని
    - ఆర్థికంగా నిరుపేద
- దిగువ వివరించిన విధంగా ఆర్థిక సహాయం అందచేయ బడుతుంది:
    - కోర్సు వారీగా శిక్షణా రుసుమును రాష్ట్ర స్థాయి ఎంపిక కమిటీ అంతిమ నిర్ధారణ చేస్తుంది.
    - పూర్తి సమయపు శిక్షణ నందించి నందుకు శిక్షణా రుసుమును హాజరు వివరాలు అందినమీదట ఎంపికైన సంస్థకే నేరుగా చెల్లించ బడుతుంది.
    - స్వస్థలానికి దూరంగా వెళ్ళిన విద్యార్థులకు శిక్షణా కాలంలో వసతి, భోజన ఖర్చులకు గాను రోజుకు రూ.200/- (రెండు వందల రూపాయలు మాత్రమే) చొప్పున మొత్తం శిక్షణా కాల వ్యవధికి, వారి శిక్షణా కార్యక్రమం ముగింపు సమయంలో, హాజరు వివరాలు అందిన మీదట ఎంపిక చేసిన అభ్యర్థులకు వారి వారి ఆంధ్రాబ్యాంకు పొదుపు ఖాతాలకు ఆన్ లైన్ లో బదిలీ ద్వారా క్రెడిట్ చేయబడుతుంది.
- అర్హతలో / ఎంపిక ప్రక్రియలో మినహాయింపులు ఇచ్చే అధికారం రాష్ట్రస్థాయి కమిటీకి ఇవ్వటమైంది. వారి నిర్ణయమే అంతిమం.